# 16న బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

- హాజరుకానున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్ రావు



**ప్రజానావ, కోనరావుపేట:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈనెల 16న బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, దీనికి కరీంనగర్ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రానున్నారని వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్ రావు పేర్కొన్నారు. మంగళవారం నాగారం గ్రామంలో వేములవాడ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి కేంద్రమంత్రి బండి సంజయ్ వస్తున్నందున కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ప్రతి గ్రామీణ బీజేపీ జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిరియాల్ కార్ బాలాజీ, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, అల్లాడి రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, వివిధ మండలాల అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, కారెడ్ల మల్లారెడ్డి,సంతోష్ రెడ్డి, రాపెల్లి శ్రీధర్, బుర్ర శేఖరర్, పరమేశ్వర్, మోకిలే విజయేందర్, మారుతి, బైరగోని సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సావిత్రీబాయి ఫులే స్ఫూర్తితో మహిళలు రాణించాలి

**మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే**



**ప్రజానావ, ఆదిలాబాద్ :** సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే అన్నారు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే గెస్ట్ హౌస్ లో సావిత్రీబాయి పూలే మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సంఘ సభ్యులతో కలిసి ముందుగా పూలే దంపతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూమహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ల కార్యాలను గుర్తించి భారత ప్రభుత్వం పూలే దంపతులకు భారతరత్న బిరుదుతో గౌరవించాలని అన్నారు . మహిళా మండలి అధ్యక్షురాలు ఉజ్వల ఉమేష్ రావు డోలే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మనిషా గురునులే సావిత్రిబాయి పూలే త్యాగాలపై పాడిన పాట అలరించగా సావిత్రిబాయి పూలే గురించి మహిళా మండలి సభ్యులు కల్పన సుకుమార్ పేట్కులే, మనిషా సతీష్ గురుణులే, స్నేహ మోహుర్లె ,ఉజ్వల వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలి మహా సంఘం, సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులు గంగుతాయి సాంబన్న షిండే ,అనిల్ గోదావరి కోట్రంగే, స్నేహ అనిల్ మొహర్లే, శాలిని భాస్కర్ ప్రధాన్, సంగీత గురునులే, మాలి మహా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గుర్నులే, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మురళీధర్ నాగోషే, జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగురే జిల్లా మాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలో మంగళవారం రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎన్ ఫోర్స్‌మెంట్అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు తరలించేందుకు రేషన్ బియ్యం సిద్ధంగా ఉన్నాయనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా, ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం వివరాలను రేషన్ షాపు వద్దకు వెళ్లి డీలర్ లలితను వివరాలు అడిగి తెలుసుకొని సదరు వ్యక్తిపై 6ఏ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందించే రాయితీ బియ్యం దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీరితో గిర్దావర్ సంతోష్ ఉన్నారు.

# పేకాట స్థావరంపై దాడి..

**ప్రజానావ, బెజ్జూర్ :** మండలంలోని కృష్ణ పల్లి గ్రామంలో పేకాట స్థావరంపై దాడి నిర్వహించి పలువురుని అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. వారి వివరాలు ప్రకారం.. సోమవారం రాత్రి పేక ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కొట్టే ప్రవీణ్ తెలిపారు. మండలంలోని కృష్ణపెల్లి గ్రామ సమీపంలో పేక ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు సీఐ ముత్యం రమేశ్ ఆదేశానుసారం సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఈ దాడిలో 14 మందిని అదుపులోకి తీసుకొగ వారి వద్ద నుండి రూ.2150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు.

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజానావ, ఉట్నూర్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవన్నీ పురస్కరించుకొని ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సీనియర్ ఉపాధ్యాయులు అజయ్ పవార్, జవీందర్,రవీందర్, సుధాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, అరుణ, స్వాతి, లక్ష్మి బాయిలు పాల్గొన్నారు.



# పెట్రోలింగ్, గస్తీ నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ప్రజానావ, ఆదిలాబాద్ :** పెట్రోలింగ్, గస్తీ నిర్వహిస్తూ నేర నియంత్రణ చేపట్టాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని మావల, రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన రూరల్ సీఐ కే ఫణిధర్, మావల రెండవ ఎస్సై గౌతమ్, పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఒక మొక్క నాటి, పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రెండు పోలీస్ స్టేషన్ల పరిసరాలను కేటాయించిన స్థలాన్ని సరిహద్దుగా ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలను పోలీస్ స్టేషన్ పరిధిని పూర్తి వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేర నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ రౌడీ షీటర్లను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. గ్రామ గ్రామాన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ గ్రామీణ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు ముజాహిద్, గౌతమ్, పీర్ సింగ్ నాయక్, మావల, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థులకు ప్రశంస పత్రాలు

**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు మంగళవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రశంస పత్రాలు అందుకున్నట్లు ప్రత్యేక అధికారి అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో బాక్సింగ్ కరాటేల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆరుగురు విద్యార్థినిలకు ప్రశంస పత్రాలు, మెమొంటోళ్లు తీసుకున్నట్లుగా తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మెమొంటో ప్రశంస పత్రాలు అందించారన్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో బీ మహాలక్ష్మి, రియా రాయ్, డీ లావణ్య, ఈ స్రవంతి, జీ వంశిత, ఎన్ అక్షిత ఉన్నారని తెలిపారు. వీరితో పాటు పీఈటీ ఉపాధ్యాయురాలు కుడ్మెత చెంచులక్ష్మి ఉన్నారు.

# మహిళపై దాడి చేసిన నిందితుడు అరెస్ట్

**ప్రజానావ, మందమర్రి :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడిబజార్ లో పాత సిఎస్పి రోడ్ వద్ద సోమవారం రాత్రి మద్యం మత్తులో కుమార్ అనే యువకుడు తాగునీరు ఇవ్వలేదనే నేపంతో రాంబాయి అనే మహిళపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి వివరాల ప్రకారం.. పాత సిఎస్పి రోడ్డులో నివాసం ఉన్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు. ఎప్పటినుండి ఆర్కే5 ఏరియా నస్పూర్ కాలనీకలో కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నాడు. నాలుగు రోజుల క్రితం పాత సిఎస్పి రోడ్ లో గల తన తల్లి ఇంటికి వచ్చాడు. మద్యం సేవిస్తూ తిరుగుతూ ఉండేవాడు. సమీపంలో గల రాంబాయి ఇంటికి వెళ్లి తాగునీరు అడగగా ఆమె కుమారుడు రవికుమార్ మొదటిసారి నీళు ఇచ్చిన తర్వాత తాగి వెళ్లిపోయిన నిందితుడు కుమార్.. మళ్లీ కాసేపట్లోనే నీళ్లు కావాలని అడగగా రాంబాయి ఖాళీ బిందెను చూపి నీళ్లు లేవని తెలిపింది. అంతలోనే బయటికి వెళ్లి గొడ్డలి తీసుకొచ్చి నిందితుడు కుమార్ అకస్మాత్తుగా ఆమెపై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. వెంటనే స్థానికులు ఆమెను మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ పంపారని సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. ఆమె కుమారుడు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మంగళవారం పోలీసులు జాతీయ రహదారి టోల్గేట్ వద్ద నిందితుడిని అదుపులో తీసుకున్నట్టు సిఐ వెల్లడించారు.






# బాధిత కుటుంబానికి సాయం

**ప్రజానావ, ఇంద్రవెల్లి:** మండలంలోని ఓల్ మద్రి గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జల్పెట్ మారుతి కుమారుడు జల్పేట్ వినోద్ అక్కడికక్కడే మృతి చెందగాచ మృతుడి తండ్రి జల్పెట్ మారుతికి వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,వెడ్మ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

